ఉత్తమ చికిత్స ఏ కారణముల చేత నయినా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 పైసల స్టాంపులో సమ్యులను సంప్రతించండి.

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F.U. (Ceylon) R.A.M. సెక్స్ స్పెషలిస్టు.

P.W.D. క్వార్టర్సువద్ద, మ్యూజియంరోడ్డు

నారసింహలేహ్యం

బంగారు వంటిది. మేహము, ఒక్కాక, నిస్సత్తువను హరించి బలమును, రక్త వృద్ధిని కల్గించును. 20 తు. డబ్బీ రు. 4-50,

రోజాపుష్ప లేహ్యము

ఆజీర్ణం, గర్భవాతం, సులబద్ధకం హరించి, రక్కగా విరేచనమును, తీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-75, పోస్టేజి రు. 1-30. మా కాటలాగు, క్యాలండరు ఉచితం.

పి.సి.ఏ. అండ్ కో: ఆయుర్వేదసమాజం. పెరిదేపి, నెల్లూరు జిల్లా.

1967 పంచాయతీరాజ్ డైరీ

కొద్దిప్రతులు మాత్రమే కలవు

ఖరీదు రు. 3 00

వి. పి. పి. ద్వారా రు. 4-25

రు. 18/- లు పంపువారికి 6 డైరీలు పోస్టేజిలేకుండా పంపబడును.

25 ప్రతులకు పైన 15% కమిషన్ యివ్వబడును. 100 ప్రతులకుపైన 20% కమిషన్ యివ్వబడును.

బ్యాంకుడ్రాఫ్టులుకాని, యం.వోలుకాని వచ్చినవారి ఆర్డర్లుమాత్రము అంగీకరింప బడును.

వివరములకు:

ఆఫీసు సెక్రటరీ

ఎ.పి.స్టేట్ ఛాంబర్ ఆఫ్ పంచాయతీరాజ్ 3-6-160, హైదరగుడ, హైదరాబాద్-1

ప్రథమ బహుమతి **కారు**

200 యితర మంచి బహుమతులు. ఇందిరాగాంధీచే ప్రారంభోత్సవము చేయబడు లైబ్రరీచేనడుపబడు లక్కీ టికెట్‌కొరకు రు 1-70 పై. పంపండి.

John Panachikal, Cochin.2

టెండరు నోటీసు

Roc. No. 1020/66 A-2. Dated 14—12—1966

సత్తెనపల్లి గ్రామ పంచాయతీ - గుంటూరుజిల్లా.

ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు పంచాయతీ రిజిష్టర్డు కాంట్రాక్టరుల దగ్గర నుండి సీల్డు టెండర్లు 31—12—1966 వ తేదీ శనివారం సాయంకాలం 3 గంటలకు ఈ దిగువ సంతకముచేసిన వారిచే తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము గం. 3-30 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, మిగతా వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు లేని టెండర్లు ఆమోదింపబడవు. టెండర్లు దాఖలు చేయుటకు ముందు క్రొత్తగా కాంట్రాక్టరుగా చేరదలచినవారు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 50-00 లు చెల్లించి కంట్రాక్టరుగా చేరవచ్చును. మరియు, క్రొత్తగా చేరదలచిన కంట్రాక్టర్లు తాలూకా తహశీల్దారు హోదాకు తక్కువగాని వారిచే మోతుబరి సర్టిఫికెట్టు దాఖలుచేయవలయును. నిర్ణీత టెండరుఫారము మరుసు రు. 1-00 చెల్లించి సదరు ఫారములోనే టెండరు దాఖలుచేయవలెను.

వరుస నెంబరు	పని వివరము	ఎస్టిమేటు మొత్తము రూ.	ధరావత్తు మొత్తము రూ.
1.	11 వ వార్డులో 2010 అడుగుల పొడవుగల రోడ్లు రిపేరు చేయుట మరియు, సైడు కాల్వలు తీయుట	550-00	27-50
2.	10 వ వార్డులో 6610 అడుగుల పొడవుగల రోడ్లు రిపేరు చేయుట మరియు, సైడు కాల్వలు తీయుట	900-00	45-00
3.	9 వ వార్డులో 3500 అడుగుల పొడవుగల రోడ్లు రిపేరు చేయుట మరియు, సైడు కాల్వలు తీయుట	700-00	35-00
4.	10 వ వార్డులోని చందా శేషయ్య యింటి నుండి బూదాటి వీరయ్య యింటి వరకు మెటలురోడ్డు వేయుట (900 అడుగులు)	2800-00	140-00
5.	10 వ వార్డులోని కూరపాటి లక్ష్మీకోటి యింటి నుండి బంధాను రామకోటి యింటి వరకు మెటలురోడ్డు వేయుట (700 అ.)	2300-00	115-00
6.	10 వ వార్డులో భవనూతుల వారి బజారులో మంచినీటి బావి కట్టించుట	2000-00	100-00
7.	8 వ వార్డులో స్వయంపాకుల వెంకటేశ్వర్లు యింటివద్ద నుండి బంధల బజారు వరకు మెటలురోడ్డు వేయుట (600 అడుగులు)	2000-00	100-00
8.	1 వ వార్డులో జొన్నకూటి దానియేలు యింటి వద్ద నుండి నంబిగాపు దొంత వరకు మెటలు రోడ్డు వేయుట (620 అడుగులు)	2000-00	100-00
9.	సత్తెనపల్లి పంచాయతీ ఏరియాలో నున్నటు వంటి బావులకు గిలకలు తీగోపులు వేయుటకు (13 బావులకు)	850-00	42-50
10.	3 వ వార్డులో శివాలయం బావి వద్ద నుండి క్రొత్త అచ్చిరెడ్డి యింటివరకు మెటలురోడ్డు వేయుట (470 అడుగులు)	1600-00	80-00
11.	4 వ వార్డులో అబ్దుల్ సత్తార్ యింటి వద్ద నుండి 3 వ వార్డులో క్రోమారు వంతెన వరకు మెటలురోడ్డు వేయుట (1050 అ.)	3300-00	165-00

(సం.) యస్. నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
గ్రామ పంచాయతీ, సత్తెనపల్లి - గుంటూరుజిల్లా.
తి. 15—12—1966.

కథానిక

పిపాస

శ్రీమతి ఆకెళ్ళ అన్నపూర్ణ

'అమ్మా!' అని పిల్చిందోకంఠం.

'ఆ పిలుపు వేనున్న తలుపునా!' అని విస్తుంది చూసేవాళ్లెవరికైనా.

ఆ పిలుపుకేం సమాధానమొస్తుంది? ఏం ఉపయోగముంటుంది! ఎవరు పలుకుతారు? తలుపులేమున్నాయిగదా! అనే జ్ఞానమేలే దామనికి. ఆ మనిషి పరిస్థితి అటువంటిది! వాతావరణంలో యినపగేటుని మూస్తుంటే వచ్చే చప్పుడులాగ, అతని కడుపులో పేగులరుస్తున్నాయి, వాటినే ఆకలి పేగులంటారేమో! సమయమూ వదకొంచుదాటింది. వేసంకాలం కాకపోయినా సూర్యుడుమట్టుకు చుర్రుమనిపిస్తున్నాడు. ఆ ఎండలో అదోరకమైన తాపమూ, తిక్కా ఉన్నాయి.

ఆ ఏల్చే వ్యక్తి మురికి లాగూ, బొక్కా తొడుక్కున్నాడు. వాటినెవరో కొన్నాళ్ళు తొడుక్కుని అతనికి ధర్మం చేశారేమో! లేక, అతనే కొనుక్కున్నాడో, పాతబట్టలకి యిత్తడి, స్టీలు సామాన్ల నమ్మి, ఆ పాత బట్టల్ని తిరిగి 'యూరోప్' మనుషుల కమ్మే వ్యాపార్లు దగ్గర! ఆ జీర్ణ వస్త్రాలూ, కనీసం కొన్ని నెల్లుగా తైల సంస్కారమటుంచి, కేశ సంస్కారానికైనా నోచుకోని అతని తలా, అన్నిట్నీ మించి అతనిలోని ఆకలీ, అతని స్ఫురద్రూపాన్ని కొరి గట్టించాయి. పలితం? దగ్గరగా వస్తే గొంగళి పురుగు వంటిమీద ప్రాకితే చీదరించుకునేట్టు చీదరించుకుంటా రతన్ని. బస్సు వెళ్ళా నోట్లో కెళ్ళే అల్పనిరిమంతులు!

'అమ్మా'! మళ్ళీ అదే పిలుపు.

ఈసారి ఆ పిలుపుకి పలితం కన్పించింది. ఎడుగు గా పున్న తలుపు రెక్కలు ఎవ మయ్యాయి. వాటి మధ్యగా అవతరించిందో అతివ.

ముంతతన్ని చూసి భయపడిం దామె. వెంటనే సంతరించుకుంది. క్షణాలు గడుస్తూంటే అతని మూర్తి భయాన్ని తోలేసి దయని ప్రేరేపించజేసిం దామెలో.

ఎదుటివనిషి మగవాడని జ్ఞాపకమొచ్చి, బొడ్డులో దోపుకున్న కుచ్చెళ్ళు క్రిందికి వదిలింది. మిగతా చీరెను యింకోసారి సరిగా ఉందో లేవో చూసుకుంది.

'అమ్మా!' కాస్త అన్నమంటే పెట్టం డమ్మా, మూర్ఖురాలైంది మెతుకుజాలి' అన్నాడా వ్యక్తి.

'పాపం ఎన్నాళ్ళయింపో అన్నం తిని, కళ్ళు పీక్కుపోయాయి. నూతిలోంచొస్తున్నట్టుంది, మాటకూడా' అనుకుందా గృహిణి.

"దొంగవెధవలండీ అన్నంతిని నాలోజులైంది, ఐదురోజులైంది అంటూ ఏడుస్తారే; అంతాడబ్బిది. తలుపులువేసున్న వాళ్లుసలవడ మెందుకో తెల్సా? - అసలాతలుపులు బాల్లా తీసున్నాయో, లోపల గడియేయడంలో చూద్దామనీ, ఒక క్రొందుసార్లు పిల్చి, తోసి చూస్తారు, లోప లెవ్వరూ కనబడకపోతే, బైట రోడ్డు నిర్మానుష్యంగా ఉంటే యింకేముంది? వాళ్ళిష్టమే యిష్టం. ఎదుటగ్గా ఏముంటే అది చేత బట్టుకునిపోతారు.

అసలు దొంగాయి. ఢిల్లీ లాంటి చోట్ల యిళ్ళల్లోకి జొరబడి, ఒక్కర్తే ఉంటే ఆడ దాన్ని భయపెట్టి దోచుకుపోతేమే!

కొంద రుంటారు. మనం అన్నం పెట్టామనుకోండి. ఉత్తన్నం పెట్టావనో, చద్దన్నం పెట్టావనో, కొంచెమే పెట్టావనో చెప్పుతారు, 'నాలుగు మెతుకులే యేశావమ్మా. అప్పన్నే, ఎంతా మీ పొట్టలకే చాల్తా' అన్నాడు మొన్న నన్నో వెధవ.'అంటూ నిన్నవ్రక్కింటి కామాక్షమ్మగారి మాటలు ఎవరినన్నా వంపి వేగంగాపోయే కార్లాగ వచ్చుగెత్తాయి మనస్సులో.

'వీడూ అటువంటివాడే అయ్యుంటాడు! అవకూపోవచ్చు. 'మనకెందుకులే' మ్మనుకుందా యిల్లాలు.

'ఓ గుప్పెడుముష్టి పెడదామన్నా బియ్యం తీసుకెళ్ళి వాడేంచేసుకుంటాడు! బజా ఎలా పెట్టటం? భోజనాలైపొయ్యాయయ్యో!' అనుకుంది. అదే బతన్లోనూ అంది.

'మాతల్లే, ధర్మతల్లివి! అనో, 'మాఁమ్మే, పోన్లేమ్మా, ఎయ్యకు పావమొస్తది' అనో, 'అంతా నువ్వేఉండుకో, మేషక్కర్లేస్తా' వనో 'వద్దులేఅమ్మా అడిక్షణీ. రేపట్రో జెబువస్తాడో' అనో అతను మెత్తగా, దీనంగాలేదు బదువుగా కదిలాడంతే.

ఆ యింటికి రెండళ్ళవ తలే, ఆ పెద్దమేడ. అది అవతలి రోడ్డుమీద కున్నా, రెండో గుమ్మం లాగుంది. చిన్నది ఈ రోడ్డు మీదికేఉంది. తలుపులుహాడా తెరిచివున్నాయి అడుగులు కష్టంమీదే పడుతున్నా ఇంకా ఆశ నడిపిస్తోంది, యీ యింట్లోనన్నా కాస్త ముద్దేస్తారేమోనని.

'ఇన్నిళ్ళు తిరుగుతేలేన్లి, ఈ యింటో బొరుకుదనేంటి?' అంది నిరాశ.

'ఏమో, చూద్దాం.' మళ్ళీ ఆశపుట్టింది, ఆ ఆశే అతనింకా బ్రతి :ండటానికార్కారణం,

'అమ్మా!' పిల్చాడు. అదే పిలుపు!

ఎవరో అటునా వస్తున్న అలికిడైంది. గోడకి అటువైపున ఆ యింట్లో పనిచేసినిలాగుంది. బొకబారు పట్ట చీరకట్టి కొప్పెట్టుకుంది. చేతిలో పళ్లెంఉంది. స్టీలుపళ్ళెం.

ఆమె లోపల్నించి తలుపుదాకా వచ్చింది. ప్రక్కగా తిరిగి ముందుకి నడిచింది. అతణ్ణి చూడ్డానా చూళ్లేదు. కొంచెం నడిచి 'టైగర్', 'టైగర్' అంటూ పిల్చింది గట్టిగా.

ఆమె రెండోపిలుపు పూర్తికాకుండానే గుర్రమంతకుక్క ఒకటి. ఆమెవచ్చినదారంటే అటువావచ్చింది. 'టైగర్ దీని పేరేనన్నమాట' అనుకున్నాడతను. టైగర్ గుమ్మంద గ్గరగాన అతణ్నోమాటు చూసింది.

గజంకన్న ఎక్కువే టైగర్ ఎత్తు; గజన్నర పొడుగుంటుంది. మూరెడు పైగావుంది దాని తోకే! సుమారు ఖానెడు మూతి. నిద్ర రొచ్చినట్టుగా తన పెద్ద నోరుతెరిచి ఆవులించింది. దాని నెలుపుల్నించి దెప్పుల్దాగా నల్లని గీతలున్నాయి. టైగర్ చేరగల మర్రిచెట్కి రంగులో ఉంది. దాన్ని చూడగానే చాలా బలంగా ఉంది కుక్క' అనిపించిందతనికి. అంత పెద్ద మేడలో ఉంటే కుక్కాయేమో బలంగా ఉండకు పరి మనుషులైతే నిత్యం డాక్టర్ చుట్టూ తిరుగుతాయి గాని!

టైగర్ ఓ నిముషం అతన్ని చూసి, ముందుకి నడిచింది.

అనిమిషుడై అనిమిషంలో తన్ని చూస్తోందో, కుక్కాని చూస్తోందో అర్థమవ్వ లేదతనికి, కుక్క దగ్గరికి రాగానే, చేతిలో పళ్ళెం క్రింద పెట్టింది. అందులో ఉంది ఉడకేసిన మాంసం. టైగర్ దాన్నోమాటు వాసన చూసి, గుమ్మంలో నిలబడ్డ అతని వైపు తిరిగింది. ఓ క్షణం అతన్ని చూసింది. దాని కళ్ళలో ఏదో వింతభావం ... అతని తల తిప్పు తినటం మొదలుపెట్టింది.

తినలేగాని అంతున్న కుక్కాకా మాంసం ఏమూలకి? నిముషంలో ఖాళీచేసింది పళ్ళెన్ని. మిగిలిన ఎముకని ఓపుపుగా, మూతి కొక ప్రక్కనే వచ్చేట్టు పట్టుకుని కొరకటం మొదలెట్టింది.

'వుట్టె పుటక అలాటి కుక్కగాదైనా వుత్తే వేళ కింత తిండన్నా ఉండేదే' అనుకున్నాడతను.

ఇంతలో లోపట్నుంచెవరో కొట్లుమూవచ్చి గట్టాట్టిం దక్కడికి. సుమారు రెండుగజాల కైవారం గల ఆ పీపా స్వరూపిణి, ఆ రెండంతస్థుల మేడకి యజమానురాలని యిట్టే గ్రహించేశాడతను. అంతవరకూ చతికిలబడ్డ ఆ దాని లేవాల్సొచ్చిం దా యజమానురాలి రాకతో.

"ఏమే, యీపూటైనా తిన్నగా తిందా?" అడిగింది యజమానురాలు.

"తిందమ్మా" అని దాని సమాధానం స్పష్టంగా చెప్పాంటే 'అమ్మా' అంటూ పడుగు పడుగున లోపల్నించొచ్చాడో కుర్రాడు. బడ్డెళ్లంటాయేమో అతనికి. యజమానురాలు 'అమ్మా' అన్న రెండు పిలుపుల్నీ విన్పించుకోలేదు. మళ్ళీ లోపలికి వొర్లేసింది.

ఆ కుర్రాడు విన్పించుకున్నాడు 'ఏమిటంటూ' గుమ్మం దగ్గిరకొచ్చాడు.

'ఆ - ఏమిటం', ముష్టోడు వొచ్చాడు! నువ్వింతోకెళ్ళు, ఎండలో కెళ్ళావంటే అమ్మగారు కూకలేస్తారు' అంది పనిమనిషి.

'నోర్ముయ్, వెధవ కాకిగోల' అన్నట్టు చూశాడా కుర్రాడోసారి. వెనక్కి తిరిగి మళ్ళీ యిటు తిరిగాడు.

'ముద్రోజులైంది వాడూ, అన్నం తిని-ఆకలి' అన్నాడా వ్యక్తి బొరిగా.

'దీంతో ఏమైనా కొనుక్కో' మంటూ అతని చేతిలో పడేశాడా కుర్రాడు దేన్నో, ఆ కుర్రవాడి లేతమనసులో నుంచి తానం తకుముందు చదివిన 'కర్ణుని దాతృత్వము' పాఠం యింకా తొలగిపోలేదు.

దాన్ని కళ్ళ కద్దుకున్నాడా వ్యక్తి. అతని కళ్ళు చెమ్మగిల్లాయి. "ఎప్పుడూ పూలా బోళ్ళ కిలాగే చెయ్యొచిలి దర్మం చెయ్యాలా! కోర్కెల్తీర్తాయి దేవుడు పెయ్యేళ్ళకీ, సీపా.." అని మూగగా దీవించే ఉంటాడు.

బైతికలాగ ఆ రూపాయి అప్పాయిగారి చేతిలోంచి, అతని చేతిలో పడుతూ, తళ తళ మెరిసిందా ఎంతలో. "నెలంతా — ముప్పయి రోజులు రెక్కలు ముక్కల్జేసుకుంటే, పొట్ట గడ్డీ, నా కొచ్చేది అటువంటివో పదీ. అటువంటిది. ఈడికి ఫకీరెదవలా తిరిగే సోమరిపోతోడికి — రూపాయే!" ఆ పని మనిషి కళ్ళలో నిప్పులుపడ్డాయి. పద్ద నిప్పు లూరుతున్నాయా? కళ్ళల్లోంచి లోపల ప్రవేశించి నోర్లోంచి 'సచ్చినాడా' అని నాలుగక్షరాలై బైటపడ్డాయి.

అంతటితో ఆగలేదా యీర్ష్య. 'అమ్మగోరూ,' 'అమ్మగోరూ' అంటూ అరిచిందాపె దీని పిలుపుకి, అడ్డుగారొస్తారా? లాసే. లోపలికి పరుగెత్తింది. కొంపలంటుకు పోయినట్టు

దాని కథనం విని 'అమ్మగారు' ఆవేశపడ్డారు. 'నీమొహం పాయిలో పెట్టా. ఏదో ఏడీ నే అనుకుంటావ్ దాన్ని. రూపాయిస్తే, ముద్దేడీ. నీ మొహం(నికీ' అంటూ మొట్టింది, ముద్దుల కొడుకని.

ఇదంతా పాపం, అతనికేం తెల్సు? ఈ గొడవ వినబడనూ లేదు. లోపల దహం చేస్తూన్న ఆకల్ని తీర్చుకుందామన్న ధ్యాసే గాని! రోడ్డుమీదే నడుస్తున్నాడు. నడుస్తున్నా డనడంకన్న అడుగు వేస్తున్నాడంటేనే బాగుంటుంది. అప్పటికి, ఆ యింటిగ్రుడ్డి నుబులు తిరిగాడతనికి.

'అయగో వాడేనమ్మ, వాడే' అంటూ ముందు గుమ్మంలో కొచ్చిందా పనిమనిషి. అతనికా పనిమనిషి తెలుసుబట్టేగు. ఏదో నడుస్తున్నాడంటే. చెట్టెక్కి గుమ్మం దగ్గర కొచ్చాడు. అప్పటికొచ్చింది, ఆ యింటి యజమానురాలు, గుమ్మంలోకి 'ఒరేయ్' అని పిల్చింది హుందాగా.

ఆ పిలుపు అతనికి వినబడ్డేదు,

మళ్ళీ అదే పిలుపు, 'ఒరేయ్.'

ఈసారి అతను విన్నాడు. ఎవర్నో నను కున్నాడు. 'మళ్ళీ నన్నే, ఒరేయ్' అన్న మాటలు చెవుల్లో బాణాల్లా దిగాయ్. అటుగా చూశాడు.

'ఇటా' అందా యజమానురాలు.

వెళ్ళాడు. 'పసిపిల్లాణ్ణి మా యజేసి. రూపాయి తీసుకుపోతావూ? ముందిటిస్తావా పోలీసులకు పోన్ చెయ్యమన్నానా?'

అతనికేం అర్థం కాలేదా ధోరణి.

'మాట్లాడలబడి మాట్లాడవేం? ఆ రూపాయి ముందిటియ్యి' గర్జించిందామె.

'నేనే యిచ్చానమ్మా, ఆ అబ్బాయికి' అంటుంటే కీచు కంఠం. అతని మనసులో కర్జుదే...

'నోర్ముయ్ వెధవా' అందా యజమానురాలు, కొడుకుని.

తరతరాలుగా కూడా, గుడ్డా జీతాలూ యిస్తూన్న కామందులే యీ పద్య ఒరేయ్యన్న పిలుపు మానేశారు. అందుకేనేమో అతనిక్కొంచెం బాధ కల్గిందా పిలుపుకి. "ఒరేయ్" "మాయ చేశానా?" "పోలీసులా?" అన్న ప్రశ్నలు పుట్టాయి మనస్సులో పుట్టిన ప్రశ్నలు పెదిమల్దాట్లేదేమో. యాంత్రికంగా రూపాయి నామె చేతిలో పెట్టేశాడు.

ఇంకా కొన్ని గజాలు నడవటానికి మాత్రమే అతణ్లో ఓపిక మిగిలింది. తర్వాత లేదు.

పై నుంచి ఎండమేడీ.లోనుంచి అకలి వేడి కలిసి అతన్ని యిగిర్చేశాయి. కళ్ళు మూతలుపడ్డాయి. యింకతిరగటం మానేసి ఎంతసేపయిందో తెలీదు. చల్లగా మొహానికి స్పర్శ తగుల్తూంటే కళ్లు తెరిచాడు. తన్నుదిదే యింట్లో ఆహారం...తేరా ఏదున్నాఉంటే, అది అతని వందినగట్టం. ప్రస్తుతంచేసే వయస్సూ మాత్రమే. ఒకపాత్రలోంచి నీళ్లు అతనిమొహంమీద వల్లుతున్నాయి. కళ్లు తెరవగానే చూసినట్టున్నాడు. కానిస్నీళ్ళు త్రాగుచూస్తూ అంటూ ఆ నాత్రను అందించాడు.

అది భాళీ కాకుండానే అతని కళ్ళల్లో తృప్తి - చల్లారిన పిపాసమల్లే గోచరించింది.

సైన్యానికి రిక్రూట్ మెంటు

గుంటూరు, డిసెంబరు 17

ఈనెల 21వ తారీఖున విశాఖపట్నం హాకీ పీపా యిలబోర్డు ఆఫీసులో సైన్యానికి, నావికదళానికి, ప్రాంతీయ సైన్యానికి రిక్రూట్ మెంటు జరుగుతుంది. ప్రాంతీయ సైన్యంలో చేరేవారికి వయస్సు 18కి పైన 35 లోపు వుండాలి. సైన్యంలో చేరదలచినవారివయస్సు 17-27 సంవత్సరాల మధ్య వుండాలి.

నర్తనకథ

నటరాజ రామకృష్ణ

(గత సంచిక తరువాయి)

నీకు 'కురూరసంధవం' కథ యిది వరకు చెప్పాను. పార్వతి పరమేశ్వరులకు పుట్టిన కుమారుడు కుమారస్వామి, తారకుని చంపినాడు. అతన్ని మహాసేనుడంటారు. అతనే సుబ్రహ్మణ్యుడు. ఆ దేవుని యెక్కువగా తమిళులు పూజిస్తారు. శివుడు, విష్ణు, పార్వతి అన్ని ప్రాంతాల్లో పూజింపబడినా, మహాసేనుడు మాత్రం తమిళ దేశంలో యెక్కువగా పూజ లందుతారు. వళలి అనేదాంట కొండమీద ఒక దేవాలయం వుంది అతనికి.అక్కడికి వెళ్ళేభక్తులు ఒక వక్కని నాట్యం ఆడుతారు. దానిపేరు "కావడిబిందు." ఇనిబూబా వక్కని తానవర నృత్యం.

ప్రసంవ ప్రఖ్యాతి చెందిన దేవదాసీల నృత్యం భరతనాట్యం - తంజావూరులో సంస్కరింపబడి-ప్రపంచ మంతట్నా వ్యాపించింది.

దేవదాసీ లెవరు? ఆ కథ ఏమిటి? అప్పుడే మీలో కొందరు ప్రశ్న లడగడానికి లేచారు. ఆంధ్ర గురించి చెప్పినప్పుడు వారి గురించి చెప్తాను.

అందంగా అలంకరింపబడిన 'కావిడి'ని భుజంపై ధరించి, దాన్ని చేతులతో పట్టుకొంటుంది, క్రింద పడిపోకుండా నర్తకులు నాట్యం చేస్తారు.

ఇది ఒక విధంగా పూజా నృత్యంగా చెప్పవచ్చును. తమిళుల అభిమాన నృత్యం మరొకటివుంది. అదే కురవంజి - అదీ తాన పద స్వరూపమే - కురవలు అనే పాత్ర ఎక్కువజాతివారు. స్త్రీలు 'సోది' చెప్పి జీవిస్తారు. ఆ కురవంజి నాటకాల్లో ప్రత్యేకంగా యెక్కడో ఒకచోట యెరుకలపాని వచ్చి సోది చెప్పుతుంది, అది ఒక ముఖ్య విశేషం. అలాంటి నృత్య నాటకాలే కురవంజి లనబడుతాయి.

ఏడు కొండలమీద వెలసిన వెంకటేశ్వరుని కథ మీకందరకు తెలిసిందే. అయినా సూక్ష్మంగా చెప్పుతాను.

ఋషులు త్రిమూర్తుల్లో గొప్పవారిని నిర్ణయించ దలచారు. కాని వారిలో గొప్పవారెవరో తెలిసికొనే దెలాగు? భృగువును ఆ పనికి నియోగిస్తారు. ఆ తరువాతైలాసం వెళతాడు.

భృగువు వెళ్ళిన సమయానికి శివుడు పార్వతి ఒంటరిగా కూర్చుని విలాసంగా వున్నారు. భృగువును చూడగానే శివుడు ఉగ్రుడవుతాడు. త్రిశూలం యెత్తుతాడు పొడిచి వేయడానికి. పార్వతి వారిస్తూంది. అక్కడనుండి నాట్యలోకం వెళుతాడు. బ్రహ్మ. సరస్వతి గూడా అలాగే వుంటారు - భృగువు వినిపోయి విష్ణువు వద్దకు వెళుతాడు. విష్ణువూ లక్ష్మితో అట పాటలతో గడుపుతూ భృగువును చూశాడు. భృగువుకు కోపం వచ్చి విష్ణు వక్షంపై గట్టిగా తంతాడు. కాని విష్ణు కోపగించుకోడు. తనను తన్నిన ఆ పాదము కందిందేమో నొప్పి తగిలిందేమో అని ఒత్తి పంపుతాడు. భృగువు అతని గొప్పతనానికి మెచ్చుకొంటాడు. అతన్ని అందరికీనూ ఉత్తమునిగా యెంచుతాడు. తీర్మానించుతాడు.

భృగువు తన భర్తను తన్నినందుకు, అతడు భృగువును శిక్షించనందుకు లక్ష్మికి చాలా కోపం వస్తుంది. ఆమె అక్కడనుండి తిరిగివెళ్ళిపోతుంది. తన్ను వదలి వెళ్ళిన లక్ష్మిని వెదుకుకుంటూ మహావిష్ణు శ్రీనివాసుడనే పేరుతో భూలోకానికి వస్తాడు. ఆంధ్ర దేశంలో కార్వేటినగర సంస్థానానికి కొంత దూరంలో వున్న కొండమీద నివాసం ఏర్పరచుకొంటాడు. కార్వేటి నగర సంస్థాన రాజుల దాయాదులు నగరి సంస్థానాధిపతులు. వారి కుమార్తె పద్మావతి. ఒకరోజు శ్రీనివాసుడు పద్మావతిని చూస్తాడు. చూచి ఆమెను ప్రేమిస్తాడు. ఆమెను పెండ్లి ఆడాలని తలంచుతాడు. అప్పుడు ఎరుకలాని రూపంలో వెళ్ళి పద్మావతికి 'సోది' చెప్పుతాడు. పద్మావతి మొదట్లో అతనిపై కోపగించింది. కాని అతన్ని పెండ్లి ఆడాలని మనస్సులో తలంచింది. అది నెరవేరుతుందో లేదో అని విచారించింది. అప్పుడు యెరుకలాని వచ్చి 'పద్మావతి శ్రీనివాసులు పెండ్లి ఆడుతుంది' అని చెప్పుతుంది.తరువాత పెండ్లిజరిగింది.శ్రీనివాసుడు వెంకటేశ్వరుడైతిరుమలకొండపై వెళిసాడు. ప్రపంచంలోగొప్పదేవుడినా పేరుగాంచాడు. ఇలా'ఎరుకలానా'లోహదిన కథలను కురవంజి అంటారు—

ఇదీ నృత్యనాటకంలాగే వుంటిగదా అని మురంబాడు? నిజమే కాని దీని స్వరూపం యెక్కువగా జానపదరూపంలో వుంటుంది, పాట. అట తీరు పల్లెప్రజలకు అందువాటులో ఉండే తీరున వుంటుంది— వీధి నాటకం, భాగవతం యింకా కొంత క్లాస్సియంగా వుంటుంది-ద్రావిడదేశాన్ని దోలిన దోళరాజులు. పాండ్యులు మొదలైనవారు పూజానన్ను యెక్కువగా పోషించారు. కాని ఆ రూపం భరతనాట్యం. భాగవత మంతటి విశిష్ట మైందిగాను -

మనం ఒక్కసారి తిరువయ్యూరు గ్రామం వెళ్ళుదాము - అక్కడ త్యాగరాజ స్వామి సమాధివుంది. త్యాగరాజు గొప్ప రాదురక్తుడు,పెద్ద సంగీతవిద్వాంసుడు. ఆయన భక్తిరసమొలికే పాటలు కొన్నివేలు వ్రాశాడు. అష్టోత్తరశత కీర్తనలు-త్యాగరాజ కీర్తనలు కర్ణాటక సంగీతంలో నుండి తీసేస్తే యిక సంగీతమే లేదని చెప్పవచ్చును, అంతటి మహోన్నతమైన అతను.

అతని కీర్తనలు యెందరో పండితులు పాడుతారు. ఎందరికో జీవనోపాధి కల్గించింది. కొందరు లక్షలు ఆర్జించారు. కాని అందరికీ భక్తి కుదరలేదు. దెంగుళూరులో నాగరత్నం అనే మహావిద్వాంసురాలు వుండేది. ఆమెకు త్యాగరాజ సంగీతమేగాక అతని భక్తికూడా అంటుకుంది-ఆమె సంగీతం పాడి లక్షలు గడించింది. మరల ఆ డబ్బంతా భక్తుచేసి త్యాగరాజునుమాడి వద్ద పెద్దగుడికట్టింది, తన వృద్ధ జీవితం అక్కడే గడిపింది.ఆక్కీర్తనలు పాడుతూ జన్మతరించింది. అలాంటి త్యాగమూర్తులు యీ కాలంలో అరుదు - అంటే త్యాగరాజులాంటి గొప్ప సంగీత విద్వాంసులు వాగేయకర్తృమవంటి భక్త గాయకులు. త్యాగయ్య తన కీర్తనలన్నీ తెలుగులో రచన చేశారు.

భరతనాట్యం ప్రపంచంలో చాలా పేరు గాంచిందన్నాను. ఎందువల్ల దాని కంత పేరు వచ్చింది?

భరతనాట్యం క్షత్రియ పద్ధతిలో రూపొందింది. ఇందులో నృత్తం దక్కగా ప్రధరించబడుతుంది. నృత్యం అంటంగా అభినయం. సంపూర్ణంగా పోషింపబడుతోంది. ఇది ఒక నర్తకి ఆటే ఆట గనుక నృత్యనాటకాలు యిందులో ఆడబడవు. క్షత్రియ కళకు కావలసిన ముఖ్యమైన మూడు అంశాలు యిందులో పరిపూర్ణతనొందుటవల్ల ఈ కళ పండితులచే ఆదరింపబడింది. శాస్త్రబద్ధమైన అభినయించాయి. తన పద్ధతిలో ప్రవర్తించే అభినయ వికాసం మరొక దానిలోలేదు. అందమైన అమ్మాయిని చక్కగా ముస్తాబయి - దేవుని గుళ్ళలోగాని, పండిత సభల్లోగాని హాయిగా పాడుతూ - ఆడుతూవుంటే - నా రూపాన్ని జూచుకొని, మైమరిచిపోతాను - నన్ను నేనే మరిచిపోతాను. నా కన్నులు ఆనందంతో నీటితో నిండుతున్నాయి. వళ్ళుపులకరిస్తుంది. ఈ భరతనాట్యం తంజావూరు నేలిన నాయక రాజుల కాలంలో ఒకవక్కని రూపంలో వెలిసి వర్ధిల్లివచ్చు. అరొక తప్పు - సమయం వృథాచేస్తేవారికి నేను దొరకను - చిక్కను అని యెర్రోవిధాల కోపగించాను. ఆఖరికి అందరూ నా తత్వాన్ని అర్థం చేసుకున్నారు. చేయకోవాలని ప్రయత్నిస్తున్నారు. నన్ను ప్రసన్నం చేసుకోవాలని కృషిచేస్తున్నారు. ఇది నా కెంతో ఆనందం కలిగించింది.

తంజావూరును తెలుగు నాయకరాజులు పాలిస్తున్న కాలం - అంటే సుమారు, నాలుగు వందల సంవత్సరాల క్రిందట - విజయ రామరాజు కొలువుకూటం - సరస్వతీ సదనంలో-నృత్యకళ ప్రత్యేకంగా పూజింపబడిన సమయం.

అప్పుడు ఆంధ్రదేశంలో 'దుప్పట్ల' అనే పూలపై ఒక పెద్ద సంగీత విద్యాంసుడు వుండేవాడు. అతడు పాడుటమేగాదు, వ్రాసే వాడు-వ్రాయకమేకాదు.తన వ్రాసిన పాటల్ని యెంతో బాగా అభినయించేవాడు. ఆ పూలపై గోపాలునికి ఒక వక్కని గుడి వుంది. ఆ గోపాలుడంటే ఆ విద్వాంసునికి యెంతో ప్రీతి. అందువల్ల ఆ గోపాలుని మీదనే కొన్ని వేల పదాలు వ్రాశాడు. అతని చేతే క్షేత్రయ్య ఆ పాటనే దుప్పట్ల గోపాల పదాలు లేక క్షేత్రయ్య పదాలు అని పిలుస్తారు, ఈ పదాలు దక్షిణ భారత నృత్యంలో, సంగీతంలో బాగా ప్రచారమయ్యాయి. ఈ పదాలు రాని నర్తకులు గాని, అభినయించని నర్తన కళాకులు వుండరు. క్షేత్రయ్య నా తెంతో గొప్పవేదకేశారు. అందుకే అతన్ని మరిచిపోలేదు.అతను పుట్టకపోతే దక్షిణ దేశంలో-భారతదేశంలో అభినయం అంత గొప్పస్థాయికి చెందివుండేదే కాదు. భారత దేశంలో కల్లా-ఆంధ్రులనే ఈ కళమీద విశాలవృద్ధి చెందడానికి క్షేత్రయ్యే కారణం. అసలు యితను అంత బాగా యీ పాటలు యెలా వ్రాయగల్గినాడు?

ఒకరోజుసాయంత్రం అవుతుంది. సంధ్య సూర్యుణ్ణి చూస్తూ నేను కృష్ణానది ఒడ్డున కూర్చున్నాను.... తంజావూరి నుండి వచ్చి నెలరోజులైంది. ఇక్